తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శుక్రవారం 19-04-2024 పేజీల్-12

# నేటినుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

## నేడు మహబూబ్ నగర్‌లో పర్యటన

హైదరాబాద్,ఏప్రిల్18: నేడు మహబూబ్ నగర్ లో అభ్యర్థి వంశీ నామినేషన్ ర్యాలీ పాల్గొని, కార్నర్ మీటింగ్ లో మాట్లాడనున్నారు. సాయంత్రం మహబూబాబాద్ లో సభ కి సీఎం బయలుదేరనున్నారు. ఇక నేటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఉదయం మహబూబ్ నగర్ లో పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రేపు సాయంత్రం మహబూబాబాద్ లో

మిగతా 2లో..

# దేవుడి పేరుతో బండి సంజయ్ రాజకీయాలు

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

## వచ్చే వర్షాకాల పంటలకు 500 రూపాయల బొనస్

### మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,ఏప్రిల్18: కరీంనగర్ జిల్లా జిల్లాలోని ఆలుగునూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పార్లమెంట్ సన్నాహక ఎన్నికల సమావేశంలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయ–ణతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న 316 బూత్ లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ తీసుకురావాలని

మిగతా 2లో..

# హామీలు అమలు చేయండి..

## సీఎం రేవంత్‌కి చెన్నూరు రైతులు లేఖ



హైదరాబాద్,ఏప్రిల్18: హామీల అమలు కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం నుంచి రైతులు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. చెన్నూర్ నియోజకవర్గం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. వినూత్న కార్యక్రమానికి రైతులు శ్రీకారం చుట్టారు. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు., చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామం మొదలుకొని రైతులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయక పోవడంతో రైతులు ఆవేదన చెందారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్ రెడ్డికి పంపారు. రైతులకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలు చేసి తీరాలని కోరారు. గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను అమలు చేస

మిగతా 2లో..

# ఎల్ఆర్ఎస్ కోసం లంచం డిమాండ్

## ఎసిబి వలలో టౌన్‌ప్లానింగ్ ఉద్యోగి

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్18:** ఓ భూమిని ఎల్ఆర్ఎస్ చేయడం కోసం టీపీఎస్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో గురువారం చోటు చేసుకుంది.

మిగతా 2లో..

# ఆస్తుల ఆరోపణలపై చర్చకు సిద్ధం..



## కోమటిరెడ్డి బ్రదర్స్‌కు జగదీష్ రెడ్డి సవాల్

హైదరాబాద్,ఏప్రిల్18:నా ఆస్తులపై చేస్తున్న ఆరోపణనలపై బహిరంగ చర్చకు నేను సిద్ధమని కోమటిరెడ్డి బ్రదర్స్ కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య ఆధిపత్య పోరు నడుస్తుందన్నారు. ఆధిపత్య పోరులో భాగంగానే బీఆర్ఎస్, కేసిఆర్ పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అషిస్సులకోసం కోమటిరెడ్డి బ్రదర్స్ ఆరాటపడుతున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ను విమర్శించే స్థాయి కోమటిరెడ్డి బ్రదర్స్ కూ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా వెనుకబాటుకు కోమటిరెడ్డి బ్రదర్స్ కారణమని

మిగతా 2లో..

# నగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం

## పలుచోట్ల ఉరుములతో కూడిన వాన

హైదరాబాద్,ఏప్రిల్18: నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. భారీ ఈదురుగాలులతో పాటు ఉరుములు, మె-రుపులతో కూడిన వానలు ఆహ్లాదపరిచాయి.

మిగతా 2లో..



# నేటినుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

మొదటిపేజీ తరువాయి..

జరిగే బహిరంగ సభ లో పాల్గొంటారు. 20 న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 20 న సాయంత్రం కర్ణాటక లో ప్రచారంలో పాల్గొని, 21న భువనగిరిలో పార్టీ అభ్యర్థి చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 22న ఉదయం ఆదిలాబాద్ లో నిర్వహించే సభలో పాల్గొంటారు. 23న నాగర్ కర్నూల్ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. 24న ఉదయం జహీరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో సీఎం రేవంత్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రెండురోజులు కేరళ పర్యటనలో భాగంగా.. వాయనాడ్ నియోజకవర్గ అభ్యర్థి రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై విమర్శలు గుప్పించారు. పినరయి విజయన్ కమ్యూనిస్టు నాయకుడు కాదని, మోదీకి మద్దతిచ్చే కమ్యూనిస్టు అని రేవంత్ రెడ్డి అన్నారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఇరవై ఏళ్ళు రాహుల్ గాంధీ భారత ప్రధానిగా ఉంటారని అన్నారు. గత పదేళ్లుగా వారణాసి ఎంపీ దేశానికి ప్రధానమంత్రిగా పనిచేశారని, వచ్చే 20 ఏళ్లు వాయనాడ్ ఎంపీలే ప్రధానమంత్రిగా ఉంటారని ఆయన వాయనాడ్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# హామీలు అమలు చేయండి..

మొదటిపేజీ తరువాయి..

తీరాలని లేఖలో రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు.వరి ధాన్యానికి ఇస్తానన్న బోనస్ రూ.500, రైతు భరోసా రూ.10వేలకి బదులు రూ.15వేలు ఇవ్వాలి. రైతు కూలీలకు ఇస్తానన్న రూ.12వేలు చెల్లించాలి. రైతు రుణమాఫీ రూ.2 లక్షలు మాఫీ చేయాలి. వీటితోపాటు రైతు బీమా, వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా రూ.25వేలు చెల్లించాలి. అని లేఖలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు రాసి పంపారు. సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డుల ద్వారా రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంతాలో నిరసన తెలిపారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు మద్దతు ప్రకటించారు.

# ఎల్ఆర్ఎస్ కోసం లంచం డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్(టీపీఎస్)గాపని చేస్తున్న వెంకటరమణి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రసన్నకుమార్ ఓ భూమి విషయంలో ఎల్ఆర్ఎస్ చేయడం కోసం ఎ÷–లాట్‌కు రూ.10 వేల చొప్పున మూడు ఎ÷–లాట్లకు రూ.30 వేలు డిమాండ్ చేశారు. తాను రూ.30 వేలు ఇవ్వలేనని, ఎ÷–లాట్‌కు రూ.5 వేల చొప్పున.. రూ.15 వేలు ఇస్తామని పాల్వంచకు చెందిన భూ యజమాని కాంపెల్లి కనకేష్ సదరు ఉద్యోగులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. తర్వాత ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు వివరించిన కనకేష్.. వారి సూచన మేరకు గురువారం టీపీఎస్‌కు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి రూ.15 వేలు లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏసీబీ డీఎస్పీ రమేశ్ వెల్లడించారు. ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఈ విషయంలో ఎవరూ భయపడవద్దని, ఫిర్యాదుదారులకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

# నగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం

మొదటిపేజీ తరువాయి..

అక్కడక్కడా జల్లులు కురిశాయి. గురువారం సాయంత్రం హైదరాబాద్ నగర శివార్లలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసాయి. ఉప్పల్, చిలుకానగర్, మల్లాపూర్, నాచారం, చెంగిచెర్ల, కీసర, కొంపల్లి,చర్లపల్లి, కాప్రా, కుషాయిగూడ, జవహర్ నగర్, నేరేడుమెట్, ఈసీఐఎల్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలోని మిగతా ప్రాంతాల్లో కూడా వర్షం పడే అవకాశం ఉంది. దీంతోపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వాతావరణ శాఖ తెలిపింది. అయితే రేపు పగటి పూట భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. సాయంత్రం కాస్త వానలు పడి, ఉక్కపోత పెరుగుతుందని చెబుతున్నారు.

# ఆస్తుల ఆరోపణలపై చర్చకు సిద్ధం..

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. కేసీఆర్ చేసిన విమర్శలు%ొ% కాంగ్రెస్ పార్టీలోనే చర్చ జరుగుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నేను జైల్ కు వెళ్ళడానికి సిద్ధమన్నారు. ప్రజల సొమ్ము తిన్న కేసులో ఏనాటికైనా జైల్ కు వెళ్ళేది కోమటిరెడ్డి బ్రదర్స్ మాత్రమే అన్నారు. నా ఆస్తులపై చేస్తున్న ఆరోపణలపై బహిరంగ చర్చకు నేను సిద్ధమని తెలిపారు.

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఫైర్ అయిన విషయం తెలిసిందే. అద్దె ఇంట్లో ఉంటున్న జగదీష్ రెడ్డి పదేళ్లలో వేల కోట్ల ఆస్తి ఎలా సంపాదించారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంతో పాటు జగదీశ్ రెడ్డి కూడా జైలుకు వెళ్లడం ఖాయమని రాజగోపాల్ రెడ్డి అన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి.. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అడ్డా అని అన్నారు. జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే రోడ్డుపై తిరగనివ్వమని హెచ్చరించారు.

# దేవుడి పేరుతో బండి సంజయ్ రాజకీయాలు



మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. బండి సంజయ్ గెలిచిన అప్పటి నుంచి ఒక్క మండలానికి, గ్రామానికి వెళ్ళలేదు.. ప్రజల ఇబ్బందులు తెలుసుకోలేదు అని ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.. వచ్చే వర్షాకాల పంటలకు 500 రూపాయల బోనస్ తో ధాన్యం కొనుగోలు చేసి తీరుతామన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఫ్రీ జర్నీ చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ తెలిపారు.దేవుడి పేరుతో బండి సంజయ్ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని పొన్నం ప్రభాకర్ చెప్పారు. సీట్లు ఓట్ల కోసం తల్లిని కూడా బండి సంజయ్ అవమానించాడు.. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రసాదం స్కీమ్ ను వేములవాడ, కొండగట్టు, ధర్మపురి ఆలయాలకి బండి సంజయ్ ఒక్క రూపాయి తీసుకు రాలేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ డకౌట్ అయిపోయింది.. కాంగ్రెస్ పార్టీ పోటీ పడేది బీజేపీ పార్టీతోనే అన్నారు. అవినీతి డబ్బును ప్రధాని మోదీ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వచ్చిన చెందాలుగా తీసుకుంటే తప్పేంటి అని అనడం నాకు అయితే సిగ్గుగా అనిపిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

### తొమ్మిది ఏళ్లలో తెలంగాణకి కేంద్రం పది లక్షల కోట్లు ఇచ్చింది

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్18: తొమ్మిది ఏళ్లల్లో తెలంగాణకి పది లక్షల కోట్లు ఇచ్చింది కేంద్రం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో 1947-2014 వరకు 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉంటే.. గత తొమ్మిది ఏళ్ల నుంచి 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామన్నారు. 26 వేల కోట్లతో హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్



నిర్మిస్తున్నాం.. పూర్తిగా కేంద్రమే నిర్మిస్తుందన్నారు. కాజీపేటలో %=విఖ% , వరంగల్ లో టెక్స్టైల్ పార్క్ కు మోదీ భూమి పూజ చేశారని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ వయబిలిటీ ఫండ్ 1204 కోట్లు ఇచ్చిందన్నారు. రైతులకు అండగా %=ఖీజు% ను ప్రధాని ప్రారంభించారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఫెర్టిలైజర్స్ ధరలు పెరిగితే మన దగ్గర కొరత లేకుండా ఇచ్చామన్నారు. ఒక యూరియా బస్తా మీద 2236 రూపాయల సబ్సిడీని ఇస్తుంది కేంద్రం అన్నారు. పీఎం కిషన్ సమ్మాన్ నిధి కింద రైతులకు పెట్టుబడి సాయం ఇస్తున్నామని తెలిపారు. ఆసియాలోనే అది పెద్ద బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్ కు హైదరాబాద్ లో భూమి పూజా చేశామన్నారు. 889 కోట్లతో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు నన్ను గెలిపించారు.. వారికి జవాబు దారిగా ఉండాలన్నారు. నేను చేశానో దాదాపు 300 పేజీలతో పుస్తకాన్ని తయారు చేశామన్నారు. మొదటి సారి హోం శాఖ సహాయ మంత్రిగా పని చేశానని తెలిపారు. సహాయ మంత్రిగా 8 రాష్ట్రాలకు ఇంచార్జ్ గా ఉన్నానని అన్నారు. ఆర్టికల్ 370 తొలగించినప్పుడు నేను హోం శాఖలోనే ఉన్నానని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దులో నేను భాగం కావడం నా అదృష్టం అన్నారు. కరోనా వచ్చినప్పుడు హోం శాఖను నోడల్ మినిస్ట్రీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం అని తెలిపారు. నోడల్ సెంటర్ కు ఇంచార్జ్ గా పని చేసి.. కరోనా టైంలో సేవ చేశానని తెలిపారు. రెండున్నర ఏళ్ల తరువాత నాకు మూడు శాఖలు ఇచ్చి క్యాబినెట్ మినిస్టర్ గా అవకాశం ఇచ్చారన్నారు. కల్చర్ మినిస్టర్ గా దేశ వ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ నిర్వహించానని అన్నారు. %ఞశీచీజు=% మినిస్టర్ గా కూడా బాగా పని చేశానసుకుంటున్నానని తెలిపారు. కేంద్ర మంత్రిగా దేశానికి సేవ చేసే అవకాశం దక్కిందన్నారు.

# భువనగిరిలో గెలిస్తేనే కిక్కు: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నల్గొండ,ఏప్రిల్18: ఎక్కడో గెలిస్తే కిక్కు ఏముందని.. భువనగిరిలో గెలిస్తేనే కిక్కు అని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మునుగోడులో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలేరు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం, నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను



బీఆర్ఎస్ పదేళ్ళు పాలించి అప్పుల రాష్ట్రంగా చేశారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయమన్నారు. కేసీఆర్ కాళ్ళ దగ్గర తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వాళ్ళా తమ గురించి మాట్లాడేది అంటూ విరుచుకుపడ్డారు. పదవుల కోసం కొట్లాడే వాళ్లం కాదన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు కందువాలు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని కాదు తనను చూసి ఓటేశారని చెప్పారు. భువనగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు లేవన్నారు. రేవంత్ రెడ్డి చాలా తెలివిగా వ్యవహరించారని.. వాళ్ళ శిష్యుడికి టికెట్ ఇచ్చి నాకు ఇన్‌చార్జ్ ఇచ్చిండు.. కేసీఆర్‌కు మొగుడు అంటే రేవంత్ రెడ్డి అని నేను ఒప్పుకుంటున్నా అంటూ పొగడ్త వర్షం కురిపించారు. . ఏడు నియోజకవర్గాల్లో ఎక్కువ మెజార్టీ కోసం ఇదే నా ఛాలెంజ్.. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీ వచ్చిన ఆ నియోజకవర్గానికి వంద కోట్ల నిధులు పక్కా అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మునుగోడు గడ్డ మీద ఏడుగురు ఎమ్మెల్యేలు ఒక వేదిక పైన చూస్తుంటే పండుగ వాతావరణం కనపడుతుందన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అడుగుజాడల్లో తాను నడుస్తానని వెల్లడించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మార్పులు చేస్తాం..

- రైతులకు పూర్తి మద్దతు ఉంటాం
- గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు
- జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి



**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి)** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల మార్పులు చేస్తామని రైతులకు పూర్తి మద్దతు ఉంటామని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు కోదండ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని తాండూర్ ప్రాథమిక సహకార సంఘ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర కిసాన్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తో కలిసి సందర్శించి తాండూర్ కేంద్రంలోని కల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఉండాలని సంఘ కార్యదర్శి జైపాల్ రెడ్డికి సూచించారు.గత ప్రభుత్వ పాలనలో రైతులను ధాన్యం కొనుగులులో అధిక తరుగు తీసి మోసం చేసి ఘనత బిఆర్ఎస్ పార్టీదని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్షించి ధాన్యం కొనుగులులో నూతన విధానంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ విధానంలో రైస్ మిల్లరులకు రైతులకు సంబంధం లేకుండా కొనుగోలు కేంద్రాలు కేంద్ర బిందువుగా వ్యవహరించాలని రైతులు ధాన్యం తూకం వేసే వరకే వారి బాధ్యత అని తూకం వేసిన వెంటనే తెల్లకాగితం కాకుండా అధికారపరమైన రసీదు ఇవ్వాలని సొసైటీ కార్యదర్శి కి సూచించారు. ధాన్యంలో ఎలాంటి అవకతవకలు జరిగిన కొనుగోలు కేంద్రాలదే బాధ్యత అని అన్నారు.పాత విధానంలో మిల్లర్లు రైతుల నుంచి నేరుగా అధిక తరుగు తీసుకునేవారని ఈ విధానంలో అలాంటి అవకతవకలు లేదని పారదర్శకంగా కొనుగోలు జరుపాలని సోసిటీ సిబ్బందికి సూచించారు.రైతులకు ఇస్తున్న రసీదుపై హమాలీలకు చెల్లిస్తున్న 36 రూపాయల వివరాలు కూడా ఆ రసీదు నందు నమోదు చేయాలని సీఈవో కు ఆయన సూచించారు. రైతు దగ్గర నుండి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జరుగుతాయని కేవలం రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా వ్యవహరిస్తుందని ప్రతి విషయాన్ని రైతులకు నేరుగా ఉన్న ఇబ్బందులను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల దగ్గర నుండి తూకం పేరుతో రైస్ మిల్లర్లు రైతులకు అన్యాయం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

**ధరణి సమస్యలపై రైతులు వివరణ కోరగా..**

రాష్ట్రంలో పాత విధానాన్ని పక్కనపెట్టి గత ప్రభుత్వం 2017 లో ధరణి అనే పోర్టల్ ద్వారా భూ రికార్డుల ప్రక్షాళన అనే పేరు మీద భూములను పార్ట్ -1 పార్ట్ -బి గా విభజించి నూతన సమస్యలకు తెరలేపిందని ఎద్దేవా చేసారు. రాష్ట్రంలో నెలకొన్న పార్ట్ -బి సమస్యలతో 18 లక్షల ఎకరాల భూమి 02 లక్షల 45 వేల మంది రైతులు పట్టాలు రాక ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జూన్ 04 వరకు పరిష్కారం అయ్యేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోతాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ నాయకులు రాజదాస్,రామచంద్ర రెడ్డి,వాసు రెడ్డి,దివిటీ కిష్టయ్య,బోయిని విఠల్ సంజీవులు,ప్రభాకర్,సంగయ్య,శ్రీ రామ్ గౌడ్, హైమద్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమిని కేటాయించండి

- స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసిన న్యాయవాదులు



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా కోర్ట్ భవన నిర్మాణం కొరకు భూమిని కేటాయించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి న్యాయవాదులు గురువారం వినతి పత్రం అందజేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వికారాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు వికారాబాద్ జిల్లా కేంద్రం లో కోర్ట్ భవనం కొరకు సర్వే నెంబర్లు 296.302.303.304 306 లో గల భూమి ఎన్నేపల్లి పరిధిలో గల హార్టికల్చర్ శాఖకు చెందిన భూమిలోనుండి 15 ఎకరాల భూమిని జిల్లా కోర్ట్ నూతన భావన ము నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ కయ్యుమ్, న్యాయవాదులు గోవర్ధనరెడ్డి, శ్రీనివాసరావు, బాలయ్య, సంపూర్ణ ఆనంద్, శంకరయ్య, రవీందర్, పరుశురాం, రాజు, నర్సింలు, అనిల్ కుమార్, సాయిరాం, సంజీవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

- ప్రచార వాహనాలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ప్రచార వాహనాలను వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గురువారం గురువారం తన నివాసం వద్ద ప్రారంభించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను నమ్మి ఓటేసిన ప్రజలు మోసపోయారని ఎంపీ ఎన్నికలలో మళ్లీ మోసపోలేరని తెలంగాణ తెచ్చిన పార్టీ బిఆర్ఎస్ ని ఆదరిస్తారని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయని బిజెపి కేవలము రాముని పేరు చెప్పి ఓట్లు అడగడానికి వస్తుందని అన్నారు. తెలంగాణలో ఈ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ రమణ, పిఎసిఎస్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి నాయకులు మల్లేశం, బాబు చౌహన్, శీను, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన
# బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి





**కొత్తూరు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** నందిగామ మండలంలోని బండోని గూడ గ్రామంలో జాలగూడెం నరసింహ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా నిర్మించిన ఇంటిలో నరసింహ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అందుకు భగవంతుడు అన్ని విధాలుగా దీవించి ఆశీర్వ దించాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ ఏప్రిల్18 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కుపన్ కోట్ గ్రామంలో గురువారం రోజు మాజీ సర్పంచ్ పద్మాచందర్, అన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మూడవత్ రామునాయక్, కుమారుని వివాహ మహోత్సవంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుయ్యాని సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్, కొత్తల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రుడిని మరోమారు ప్రదాని చేద్దాం..

- మునిపల్లి మండల అధ్యక్షులు ఉపేందర్

**అందోల్, ఏప్రిల్18 (ప్రజాజ్యోతి) :** అందోల్ నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి మండలం తాటిపల్లి గ్రామంలో గురువారం మునిపల్లి మండల బిజెపి కమిటీ సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ కరపత్రాలు పంచుతూ నరేంద్రుడిని మరోమారు ప్రదాని చేయాలని, తమ అమూల్యమైన ఓటును కమలం పూవు గుర్తుకు వేయడం ద్వారా మోడీకి మద్దతుగా నిలవాలని ఓటర్లను కోరారు. మోడీ గ్యారంటీ అంటే గ్యారంటీగా అమలయ్యే గ్యారంటీ అని, దేశం అభివృద్ధి పథంలో నడవాలన్నా.. దేశం సుభిక్షంగా ఉండాలన్నా.. శాంతిభద్రతలు కాపాడాలన్నా.. భారతావనికి మరోమారు మోడీ ప్రదాని



కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఓటర్లకు వివరిస్తూ, పార్టీ మేనిఫెస్టోతో కూడిన కరపత్రాలను పంచుతూ బిజెపికి ఓటు వేయాలని కోరారు. గురువారం నిర్వహించిన ప్రచారంలో మునిపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఉపేందర్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సిద్దయ్య గుప్తా, సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్, వీరన్న పాటిల్, శ్రీశైలం, మరియు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన శస్త్రచికిత్స నిర్వహించిన ల్యాండ్ మార్క్

## – ఏఆర్ టెక్నాలజీతో మోకాలి మార్పిడి విజయవంతం




**హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** అత్యాధునిక ఆగ్మెంటెడ్ రియాలిటీ(ఏఆర్) నేవిగేషన్ టెక్నాలజీని ఉపయోగించి ల్యాండ్ మార్క్ హాస్పిటల్లో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు ల్యాండ్ మార్క్ హాస్పిటల్ చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సుధీర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏఆర్ ను శస్త్రచికిత్స రంగంలోకి తీసుకురావడం వల్ల పెద్ద పెద్ద పరికరాలు ఉపయోగించాల్సిన అవసరం లేకుండానే ఇంప్లాంట్లను అత్యంత కచ్చితంగా లోపల అమర్చవచ్చని అన్నారు. అలాగే శస్త్రచికిత్స మొత్తం వైద్యుడి నియంత్రణలోనే ఉంటుందని, టెక్నాలజీ అనేది కేవలం సాయం చేయడం, మార్గదర్శనం చేయడానికే పరిమితం అవుతుందన్నారు. ఏఆర్ పరికరాల వల్ల సర్జన్ అత్యంత కచ్చితంగా ఎలైన్‌మెంట్‌ను అంచనా వేయగలరని చెప్పారు. తెలంగాణ ఏపీలో ఇప్పటికి దాదాపు 70 వరకు శస్త్ర చికిత్సలను ఈ కొత్త ఏఆర్ టెక్నాలజీతోనే విజయవంతంగా చేసినట్లు చెప్పారు. శస్త్రచికిత్స తర్వాత ఒక్క రోజులోనే డిశ్చార్జ్ అయ్యి తాము సొంతంగానే నడుస్తున్నట్లు సరోజ(58), ప్రసాద్ రెడ్డి(64)లు తమ అనుభవాన్ని పంచుకున్నారు.

# బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా వన్నవాడ రవీందర్ రెడ్డి



**యాచారం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ గా మండల పరిధిలోని నజ్దిక్ సింగారంకు చెందిన వన్నవాడ రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాదీష్ తనకు నియామక పత్రం అందజేసినట్లు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం యాచారంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..తాను బిజెపి పార్టీకి చెందిన కుటుంబంలో పుట్టి చిన్న నాటి నుండే జాతీయ భావాలతో పెరిగి విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేశానని పేర్కొన్నారు. ఏబీవీపీలో విద్యార్థి నాయకుడిగా బీజేవైఎంలో అనేక ఏళ్లుగా చురుకుగా పనిచేసిన తనను గుర్తించి అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను నమ్మకంతో నెరవేరుస్తానని తనకు అవకాశం కల్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డికి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పు బాషకు జిల్లా అధ్యక్షులు యాదీష్ కు, మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ కు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిత్యం ప్రమాదాలమయం గాజులరామారం కూకట్పల్లి రోడ్డు




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి )** గాజులరామారం లోని పలు కాలనీల ప్రజలు మరియు జీడిమెట్ల వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని స్కూల్స్ కి, ఆఫీస్ కి వెళ్లాల్సిన పరిస్థితి. గాజులరామారం నుండి కుకట్పల్లి వరకు ఉన్న 30 ఫీట్ల రోడ్లో, 100 ఫీట్ల రోడ్ లో ఉండే ట్రాఫిక్ ఉన్నప్పటికీ కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ రోడ్డుని విస్తరించడం మర్చిపోయారు. గత కొన్ని సంవత్సరాల క్రితమే 100 ఫీట్ల రోడ్డు మార్కింగ్ చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. కూకట్పల్లి టు జీడిమెట్ల కనెక్టివిటీ ఉన్న ఈ రహదారి గుండా వివిధ కంపెనీల బస్సులు, స్కూల్ బస్సులు, ఆటోలు, టూ వీలర్స్ తో పాటు వివిధ రకాల వాహనాలతో ఈ రహదారి ప్రతిరోజు రద్దీగా ఉంటుంది . రోడ్డు విస్తరణ విషయాన్ని పాలకులు అధికారులు పూర్తిగా పక్కన పెట్టడం వలన ప్రజల ప్రాణాలు పోవడానికి కారకలవుతున్నారు. మూడు నెలల వ్యవధిలోనే ముగ్గురి ప్రాణాలను పొట్టలు పెట్టుకున్న ఈ యొక్క రోడ్డు ని విస్తరించాలని ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని , అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# జహీరాబాద్‌లో పోటీ జాతీయ పార్టీల మధ్యే..?

## – గెలుపుపై ఎవరిదీమా వారిదే – పార్లమెంట్ వ్యాప్తంగా జోరందుకున్న ప్రచారం – కీలకం కానున్న యువ ఓటర్లు





**అందోల్, (ప్రజాజ్యోతి) :** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి రాష్ట్రంలో ప్రధాన పార్టీలుగా ఉన్న కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ నుంచి బలమైన అభ్యర్థులను ఆయా పార్టీలు పోటీలో దింపినప్పటికీ పార్లమెంటు పరిధిలోని కీలక నేతలు పార్టీలు మారుతుండడంతో జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో త్రిముఖ పోటీ కాస్త ద్విముఖ పోటీగా మారనుంది. రాష్ట్రంలో అధికారం చేతులు మారడంతో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీల్లోకి బిఆర్ఎస్ నుండి వలసలు పెరిగాయి. బిఆర్ఎస్ ముఖ్యనాయకులు పార్టీని వీడడంతో అటు రాష్ట్రంలో ఇటు జహీరాబాదులో బిఆర్ఎస్ పార్టీ బలహీనపడిందనేది ప్రజల్లోకి బలంగా వెళ్లింది. గత రెండు పర్యాయాలు(2014, 2019) జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి బీమరావు బసవంతరావు పాటిల్ టిఆర్ఎస్(బిఆర్ఎస్) పార్టీ నుండి ఎంపిగా గెలవగా.. ఈ సారి మాత్రం రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో బీమరావు బసవంతరావు పాటిల్ బిఆర్ఎస్ వీడి, రాష్ట్రంలో అధికారం చేజిక్కుంచుకునే దిశగా పావులు కదుపుతున్న బీజెపిలో చేరి టికెట్టు దక్కించుకొని మరో మారు ఎన్నికల బరిలో నిలిచారు. కాగా గతంలో పార్లమెంటు పరిధిలో బలంగా ఉన్న బిఆర్ఎస్ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం కోల్పోవడం, ముఖ్యనేతలు పార్టీని వీడడంతో బిఆర్ఎస్ అనూహ్యంగా బలహీన పడింది. ప్రస్తుతం బిఆర్ఎస్ నాయకత్వం పార్టీ తరుపున జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన గాలి అనిల్ కుమార్ ని బరిలోకి దింపినా అతడు స్థానికేతరుడనే ప్రచారం జోరుగా జరుగుతన్నందున బిఆర్ఎస్ గట్టిపోటీని ఇవ్వబోదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**అభ్యర్థుల బలాబలాలు:**

జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో మొత్తం 7అసెంబ్లీ నియోజకవర్గాలుండగా ఇందులో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్తానాలు కాంగ్రెస్ గెలుచుకోగా, రెండు స్థానాలు బిఆర్ఎస్ గెలుచుకుంది. కాగా ఒక స్తానం కమలనాథులు చేజిక్కించుకున్నారు. మొత్తం 7నియోజకవర్గాలలో ఎల్లారెడ్డి(కాంగ్రెస్), జక్కల్(కాంగ్రెస్), బాన్సువాడ(బిఆర్ఎస్), కామారెడ్డి(బిజెపి), నారాయణ ఖేడ్(కాంగ్రెస్), అందోల్ (కాంగ్రెస్), జహీరాబాద్(బిఆర్ఎస్) లు గెలుపొందాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో బిబి పాటిల్ 4,34,244 ఓట్లు పొంది విజయం సాధించగా.. కాంగ్రెస్ తరపున మదన్ మోహన్ రావు 4,28,015 ఓట్లతో గెలుపుకు సమీప దూరంలో నిలిచారు. అయితే ఈ సారి బిబి పాటిల్ పార్టీ మారి బిజెపి తరపున పోటీ చేస్తుండటంతో పోటీ జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి మధ్యే ఉంటుదనేది సత్యదూరం కాని విషయం. సురేష్ షెట్కార్ స్థానికులు కావడం, బలమైన సామాజిక వర్గీయుడు, రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉటడడం, పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లోని నాలుగింటిలో కాంగ్రెస్ ఎంఎల్ఎలు గెలవడం వంటి అంశాలు కాంగ్రెస్ అభ్యర్తి షెట్కార్ కి అనుకూలించనుండగా.. బిజెపి అభ్యర్థి బిబిపాటిల్ స్థానికుడు కావడంతో పాటు బలమైన సామాజిక వర్గం లింగాయత్ వర్గీయుడు, యువ ఓటర్ల బలం పార్టీకి అధికంగా ఉండడం, మోడీ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం, దేశ భద్రత, అయోద్యలో రామమందిర నిర్మాణం, సామాజిక మాద్యమాల ద్వారా విస్తృత ప్రచారం, బిజెపి పార్టీ సింపథైజర్లు, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దల్, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థల సహకారం పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపుకు ఓటర్లను ప్రభావితం చేసే అంశాలుగా చెప్పవచ్చు. ఫలితాలు ఎలా ఉన్నా జహీరాబాద్ లో పోటీ మాత్రం ప్రధానంగా ఇరు జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి మధ్యే ఉంటుందని, బిఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వబోదని ప్రజల్లో జోరుగా చర్చ జరుగుతున్నది.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

## – ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి – నిరిచ్ మండ్ హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**యాచారం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని రాణించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సాగర్ రహదారిలోని తమలోనిగూడ గేటు సమీపంలోని నిరిచ్ మాండ్ హెూటల్ ను ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొని నిర్వాహకులు మద్దెల వెంకటేష్, చిక్కుడు వెంకటేష్ లతో కలసి హెూటల్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధిలో రాణిస్తూనే అభివృద్ధి పథంలో పురోగమించాలని అన్నారు. వ్యాపార రంగంలో వినియోగదారుల మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. వ్యాపారంలో లాభ, నష్టాలను సమతుల్యం చేసుకుంటూ వెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, రమావత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మండల అధ్యక్షులు మస్కు నర్సింహా, సంధాని, ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, గజ్జి రామకృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ సంతోష రమేష్,, గడాల మల్లేష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి దామోదర రాజనరసింహను కలిసిన పులిమామిడి రాజు

– కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల రాజును అభినంచిన మంత్రి

– నీలం మధు గెలుపుకోసం కృషి చేయాలని సూచన



**అందోల్, ఎప్రిల్18 (ప్రజాజ్యోతి):** పులిమామిడి రాజు గత వారం బిజెపి ని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని మంత్రి నివాసంలోని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు దామోదర రాజనరసింహను పులిమామిడి రాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పులిమామిడి రాజుకు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు అభినందించారు. అనంతరం జరిగిన చర్చలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలంమధును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, మధు గెలుపుకోసం నియోజకవర్గంలోని కార్యకర్తలను బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న 6 గ్యారంటీ పథకాలను ప్రతి ఓటరుకు వివరించి, ఓటర్లలో అవగాహన కల్పించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మంత్రి సూచించారు. మంత్రిని కలిసిన వారిలో మునిపల్లి రమేష్, కృష్ణ, పీఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, చిన్న, తాలెల్మ రాము, నల్ల సాయి కిరణ్, సోమశంకర్ తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్న కాసాని




**చేవెళ్ల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గురువారం తెలంగాణ భవన్లో టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ ను అందుకున్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎంపీలు జిల్లా అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన ప్రజలు, నాయకులు

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. బీఆర్ఎస్, బీజేపీ లకు చెందిన పలువురు నాయకులు శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన అన్నారు.



### రానున్న పార్లమెంటు ఎన్నికల్లో

## కాంగ్రెస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

– కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఈనెల 19న జరగనున్న విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా బుధవారం కెపిహెచ్బి కాలనీ రోడ్లు నెంబర్ 1లో సితార హోటల్లో ముఖ్య నాయకులతో కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో వీలైనంత త్వరగా కమిటీలు నియమించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి రెండు డివిజన్లకు కలిపి ఒకే చోట త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ మతపరంగా జనాభాను విడదీయడం అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కాదన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రతి ప్రయోజనాల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పోరాడాలని సూచించారు. ఈ సమావేశంలో టీ పిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం, ఏ ఏ బ్లాక్ నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి , గొట్టుముక్కల వెంకటేశ్వరరావు , కొప్పిశెట్టి దినేష్ కుమార్ ,9 డివిజన్ అధ్యక్షులు , మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు .

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని

## పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

– తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో ఏవిధంగా అయితే రేవంత్ రెడ్డిని గెలిపించమో అంతకు పై మెజారిటీతో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునిత మహేందర్ రెడ్డిని గెలిపించి రాహుల్ గాంధీకి మరియు రేవంత్ రెడ్డికు బహుమతి ఇవ్వాలని కోరుతూ, బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపుకై పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అభ్యర్థి పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడం సృజన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జోత్స్నాశివారెడ్డి కందాడి శివారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నా రెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐకార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## సొమ్మసిల్లిన మహిళా, సపర్యలు చేసిన మాణయ్య..!

– మానవత్వ దృక్పథంతో తల్లీకొడుకులకు భోజనం ఏర్పాటు



**నందిగామ, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** ఎండ వేడికి తట్టుకోలేక రోడ్డు పక్కన రెండేళ్ల బాబుతో మహిళా సొమ్మసిల్లి పడిపోగా, గమనించిన కొత్తూర్ మున్సిపల్ కు చెందిన గాలిగాని మాణయ్య గుర్తుతెలియని మహిళకు సపర్యలు చేసి చేరదీశారు. కొంత సమయం తరువాత స్పృహలోకి రావడంతో బాబుకు తల్లికి తన సొంత ఖర్చులతో భోజనం ఏర్పాటు చేసారు. ఈ సంఘటన బైపాస్ రహదారి పక్కన గురువారం చోటు చేసుకుంది. వివరంగా చెప్పాలంటే మానవత్వ దృక్పథంతో తల్లీ బాబుకు భోజనం, పండ్లు ఏర్పాటు చేసిన మాణయ్యను అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అక్కడ ఉన్న ప్రజలు అభినందించారు.

## ఎస్బి పల్లిలో ముగిసిన శ్రీకాంత్ స్మారక క్రికెట్ టోర్నమెంట్

– విజేతలకు షీల్డ్‌తో పాటు నగదు బహుమతి అందజేత

– బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుఎమ్మె సత్యనారాయణ



**కొత్తూరు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు యువత క్రీడల పట్ల మక్కువ చూపాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు.కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో నాలుగు రోజుల పాటు కొనసాగిన శ్రీకాంత్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. విజేత గా నిలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు 15 వేల నగదు తోపాటు షీల్డ్, రెండవ బహుమతి ముంబై ఇండియన్స్ జట్టుకు పదివేల నగదు తో పాటు షీల్డ్ లను అందజేశారు. మూడు నాల్గవ స్థానంలో నిలిచిన జట్లకు 5000 చొప్పున నగదును అందజేశారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతో శారీరక దారుఢ్యం తో పాటు మానసి కొల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడల వల్ల ఐకమత్యంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఆటల పోటీలను విజయవంతం చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు వడ్డే బాలయ్య, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, సీనియర్ నాయకులు ఎమ్మె నరసింహ, జామకాయల కృష్ణయ్య, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మె వెంకటయ్య, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన జోగినాథ ఉత్సవ విగ్రహం

– వెండితో తయారు చేసిన ఉత్సవ విగ్రహానికి అభిషేకం, అలంకరణ, పూజలు

– రథంపై ప్రతిష్టించేందుకు ఆలయం నుండి గౌని వరకు ఉత్సవ మూర్తి ఊరేగింపు



**అందోల్, ఎప్రిల్18 (ప్రజాజ్యోతి) :** జోగిపేట జోగినాథ జాతరలో భాగంగా స్థానిక గుట్టపైన వెలసిన జోగినాథ ఆలయంలో రథంపై ప్రతిష్టించే ఉత్సవ విగ్రహానికి గురువారం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయంలో విశేష పూజలు అందుకున్న వెండితో తయారు చేసిన శ్రీ జోగినాథుని భారీ ఉత్సవ మూర్తిని పూదండలతో అందంగా అలంకరించారు. పూజలు పూర్తయిన అనంతరం ఉత్సవ విగ్రహాన్ని జోగినాథ స్వామి దేవాలయం నుండి గౌని చౌరస్తా వద్దగల స్వామి వారి రథం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి రథంపై ప్రతిష్టించారు. ఈ పూజా కార్యక్రమంలో రథోత్సవ కమిటీ సభ్యులు డాకూరి శివ శంకర్, పట్లూరి శివ శేఖర్, సురేందర్ గౌడ్, డిబి నాగభూషణం, చాపల వెంకటేశం, చింతల సురేష్, రంగ సురేశ్, అవుసలి ప్రభాకర్, రెడ్డి పల్లి బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు, అల్లె యాదగిరి, అంతం శ్రీనివాస్, డి.శ్యామ్ లతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

– చేవెళ్ల ఇంచార్జ్ పామెన భీమ్ భరత్

– రావులపల్లి ముడిమ్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన భీమ్ భరత్

– చేవెళ్లలో వర్షాన్ని లెక్కచేయకుండా కాంగ్రెస్ నాయకుల ప్రచారం





**చేవెళ్ల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని చేవెళ్ల ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు.రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా చేవెళ్ల మండలంలోని రావుల పల్లి,ముడిమ్యాల గ్రామాలలో ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జి భీమ్ భరత్ ప్రారభించారు. అనంతరం ముడిమ్యాల గ్రామంలో వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భీమ్ భారత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ప్రతి కార్యకర్త అత్యంత భారీ మెజారిటీ తో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపునిచ్చారు.గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్ కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగుతున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మల్లించే దిశగా కష్టపడి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎన్నికల అసెంబ్లీ ఇంచార్జ్ చింపుల సత్య నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, చేవెళ్ళ మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పీసీసీ సెక్రటరీ జనార్దనరెడ్డి, మాజీ సర్పంచ్ లు మధుసూధన్ గుప్తా, పడాల ప్రభాకర్, కుమ్మెర పాండు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్రెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకటేష్ బాబు రాంరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, తరుణ్, నర్సింహులు, శ్రీను, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 108 వాహనంలో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

– సిబ్బందికి పలువురి ప్రశంసలు



**అందోల్, ఎప్రిల్18 (ప్రజాజ్యోతి):** 108 వాహనంలో ఓ మహిళ ప్రసవం కావడంతో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. గురువారం మధ్యాహ్నం హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన మంజుల అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతూడటంతో 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే గ్రామానికి వెళ్లిన వాహనం మంజులను డెలివరీ నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు వాహనంలో తీసుకువస్తున్నారు. మార్గమధ్యలోకి రాగానే నొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది వాహనంలోనే మంజులకు డెలివరీ చేశారు. దీంతో మంజుల పండంటి ఆడబిడ్డ జన్మించింది. తల్లి బిడ్డలను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 వాహనం ఈ ఆర్ సి పి డాక్టర్ హబీబ్, ఈఎంటి ఎం శ్రీనివాస్, పైలట్ కృష్ణమూర్తిలను కుటుంబ సభ్యులు అభినందించారు. సకాలంలో వైద్యం చేయడంతో తల్లి బిడ్డలకు ప్రాణాపాయం తప్పిందని 108 సిబ్బంది తెలిపారు.

# రాంగ్ రూట్ వచ్చే వెహికల్స్‌కు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,ఎస్ఐపి నవీన్ కుమార్,సిబ్బంది ఆధ్వర్యంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ యూ టర్న్ దగ్గరలో రాంగ్ రూట్ లో వచ్చే వెహికల్స్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 10 వెహికల్లను టు వీలర్ సీట్ చేయడం జరిగింది. మియాపూర్ లాండ్ ఆర్డర్ పిఎస్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. విఎన్ఆర్ కాలేజ్ దగ్గర ఎస్ఐపి మల్లేశ్వర్, సిబ్బంది ఆధ్వర్యంలో రాంగ్ రూట్లో వచ్చే వెహికల్స్ ను ఒక వాటర్ ట్యాంకర్ ఒక స్కూటీ,బొలెరో వెహికల్ ను సీజ్ చేయడం జరిగింది,బాచుపల్లి పిఎస్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు.వాహనదారులకు మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ తరపున తెలియజేయునది ఏమనగా ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ రూట్లో వెహికల్ నడపకూడదని కోరుచున్నాము, ఎంతటి వారైనా సరే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు మీరు కారణంగా మారకూడదని కోరుచున్నాము అని తెలియజేశారు.

### ఆడబిడ్డ వివాహానికి బాణావత్

# చందు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారం

**(ప్రజా జ్యోతి ఏప్రిల్18/ తలకొండపల్లి)** మండల పరిధిలోని గడ్డమీద తండా గ్రామ పంచాయతీకి చెందిన అర్లకుంటతండాలో జరుప్లావత్ శంకర్ కూతురు వివాహానికి బాణావత్ చందు చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ భీంలాల్ నాయక్ 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బాణావత్ దాస్య నాయక్,భీంలాల్ నాయక్, శ్రీను నాయక్,రమేష్ నాయక్,శ్రీరామ్ నాయక్, పండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంటు ఎన్నికల్లో ఎండి జాంగిర్‌ను గెలిపించాలి

– సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పీ అంజయ్య



**యాచారం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** వచ్చే నెల 13న నిర్వహించే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి సిపిఐఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ కు ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య అన్నారు. కుర్మిద్ద లో గురువారం ఎండి జాంగిర్ ను గెలిపించాలని కోరుతూ పి అంజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. అంజయ్య మాట్లాడుతూ.. ప్రజల హక్కుల కోసం నిరంతరం నిస్వార్థంగా పోరాడుతూ మహత్తర తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న నాయకుడు ఎండి జాంగిర్ అన్నారు. ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాన్ని అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పేదల పెన్నిధి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను ప్రజలు గెలిపించి ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి దామోదర కూతురు త్రిష మణికంఠ



**అందోల్, ఎప్రిల్18 (ప్రజాజ్యోతి) :** ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని పుల్కల్ మండలంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకల్లో మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష మరియు అల్లుడు మణికంఠ లు పాల్గొన్నారు. మిన్పూర్ గ్రామానికి చెందిన గోరం రాణిబాయి కూతురి వివాహ వేడుకలో పాల్గొనడంతో పాటు మరొక కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురేందర్ రెడ్డి కుమార్తె వివాహా వేడుకల్లో కూడా త్రిష,మణికంఠ లు పార్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఆమె వివాహం తర్వాత మొదటిసారి తమ మండలానికి రావడంతో అక్కడున్న మహిళలు ఆమెను పలకరించే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న ఆడపడుచులతో త్రిష కాసేపు ముచ్చటించి వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. అనంతరం పుల్కల్ మండల్ మంతూర్ గ్రామం లోని ఆస్తానా ఈ యూసుఫీ దర్గాని త్రిష రాజనర్సింహ-మణికంఠ గార్లు సందర్శించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా ఆస్థాన నిర్వాహకులు నూతన దంపతులైన త్రిష మణికంఠ లను శాలువాతో సత్కరించి ఉర్స్ ఎ షరీఫ్ మెమొంటోను అందజేసారు. వారి వెంట యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ ఎగురవేస్తాం

– వి పూజిత జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ హాఫీజ్ పెట్ డివిజన్ ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామం నందు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేటట్లు చూస్తానని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆమె హాఫీజ్పేట్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు అవ్వండి..

– కట్టెబోయిన శివకుమార్ యాదవ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ లో ముంతాజ్ అనే పేషంట్ కి హార్ట్ సర్జరీ కోసం అత్యవసరంగా అరుదైన ఏ – వి ఈ బ్లడ్ దొరక్క సతమతం అవుతున్న సమయంలో వరల్డ్ రికార్డ్ బ్లడ్ ఓనర్ డాక్టర్ సంపత్ కుమార్ మేము సైతం మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కట్టే బోయిన శివకుమార్ యాదవ్ ని సంప్రదించగా వెంటనే ఏఐజి హాస్పిటల్ కి వెళ్లి 12 టైం బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కట్టెబోయిన శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచిస్తూ, అంతే కాకుండా ఎంతోమంది బ్లడ్ దొరక్క ప్రతి రెండు నిమిషాలకు ఒక మనిషి చనిపోతున్నారు ఇలా జరగకూడదు అన్న ఉద్దేశంతో రక్తదాన శిబిరం గా మేము సైతం మీకోసం ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఇప్పటిదాకా 218 మందికి మేము సైతం ఫౌండేషన్ నుంచి రక్తం అందించడం జరిగిందని, అలాగే 44 సార్లు అన్నదానం చేయడం జరిగింది అని అన్నారు. ప్రతి ఒక్కరూ నాకు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి సహకరిస్తారని ఆశిస్తూ అలాగే బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను మేము సైతం మీకోసం ఫౌండేషన్ రెండు తెలుగు రాష్ట్రాలలో ఎవరికి రక్తం అవసరం వచ్చినా ఎవరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకున్న మేము సైతం మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్ ని ఈ నెంబర్కు 6302200800 సంప్రదించగలరు.

## ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి శ్రీరామరక్ష

– బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి

– బిజెపి లో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త గుర్రాల రాంభూపాల్ రెడ్డి



**కల్వకుర్తి, ఏప్రిల్18 (ప్రజా జ్యోతి)** కల్వకుర్తి పట్టణంలో పద్మశాలి కళ్యాణ మండపం లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సమావేశంలో బిజెపి కామారెడ్డి శాసనసభ్యు లు కటేపల్లి వెంకటరమణారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుర్రాల రాంభూపాల్ రెడ్డి తన మిత్ర బృందం అనుచరులతో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కటేపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలకు మరియు ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ముందు వరుసలో నిలిపి అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన మోడీ గారి నాయకత్వంలో దేశంలో అనేకమంది పార్టీలో చేరడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికలలో కూడా మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ గారు 400 సీట్లతో విజయం సాధించడం ఖాయమన్నారు. కల్వకుర్తిలో పార్టీలో చేరిన గుర్రాల రాంభూపాల్ రెడ్డి వారి మిత్ర బృందాన్ని అభినందించడం జరిగింది. గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని రావడం ఖాయమని, నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, దేశంలో అనేక చరిత్రత్మకమైన నిర్ణయాలు తీసుకున్న ప్రధానిగా నరేంద్ర మోడీ చరిత్రలో నిలవడం, అయోధ్యలో రామాలయం 370 ఆర్టికల్ తదితర నిర్ణయాలు తనకు నచ్చి ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందన్నారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో భరత్ ప్రసాద్ ను గెలిపించుటకు కార్యకర్తలు అంతా సైనికుల్ల పనిచేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపిలో చేరిన విశ్రాంత ఉపాధ్యాయులు గిద్దె నర్సిరెడ్డి, గుజ్జరి శ్రీనివాస్, పున్న జగన్, రామకృష్ణ,పూరీ రాఘవేందర్, అరవింద్ తదితరులు భారీ స్థాయిలో చేరడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, నాయకులు కృష్ణ గౌడ్, రాఘవేందర్ గౌడ్,సురేందర్, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి,బాబీ దేవ్, రవి గౌడ్,చందు ముదిరాజ్, నరేష్ గౌడ్, విజయ్, శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సోదరుడు కృష్ణారెడ్డికి ఘన సన్మానం




**కల్వకుర్తి ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనముల కృష్ణారెడ్డిని గురువారం వెల్దండ మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో కృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం బచ్చు రామకృష్ణ పలు విషయాలపై కృష్ణారెడ్డి తో మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి మిరియాల రాజయ్య వెల్దండ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు వెంకటరమణ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ శరత్ వెంకటస్వామి రంజిత్ గుగ్గిళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

– ఎంపీడీవో వెంకట్ రాములు



**కల్వకుర్తి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో వెంకట్ రాములు పేర్కొన్నారు గురువారం ఎంపీడీవో ఛాంబర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాలలో తాగినీటి వసతి నీడ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు ఎండ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో గ్రామాల ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ దేవేందర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## 'ఈటెల' నామినేషన్‌కు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

– మల్కాజిగిరిలో భారీ మెజారిటీతో 'ఈటల' గెలుపు ఖాయం: వీకే మహేష్



**మౌలాలి, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మంత్రి, మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గురు వారం అట్ట హాసంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి మల్కా జిగిరి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ ల నుంచి పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు 'ఈటల' ను మర్యాద పూర్వకంగా కలిసి 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. అనంతరం బీజేపీ నేతలు మాట్లాడు తూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉద్య మ గొంతుకై ఈటల రాజేం దర్ చురుకుగా వ్యవహరించారన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి గా కరోనా వంటి క్లిష్టమైన సమయంలో నిరంతరం ఆయన ప్రజలకు అందు బాటులో ఉండి తన సేవ లందించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాల్లో కొలువైన 'రాజేందర్' అన్న ఈ సారి బిజెపి అభ్యర్థి గా బరిలో నిలిచి ప్రత్యర్థి పార్టీలకు గట్టి సవాల్ విసిరా రన్నా రు. మల్కాజిగిరిలో 'ఈటల' భారీ మెజారిటీ తో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ



సభ్యుడు వీకే.మహేశ్, మౌలాలి, వినాయక్ నగర్ డివిజన్ ల కార్పొరేటర్లు గున్నాల సునీత శేఖర్ యాదవ్, క్యానం రాజ్యలక్ష్మి, మేడ్చ ల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీని వాస్ ముదిరాజ్ ,జిల్లా కో కోశా ధికారి జీడి. బాలచందర్ గౌడ్, సీనియర్ నేతలు అనిపెద్ది సాయిబాబు, మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగదీశ్ గౌడ్, ధనుంజయ, గణేష్ ముది రాజ్, వెంకటేష్ ముదిరా జ్, బీసీ కులాల ఐక్య వేది క సంఘం అధ్యక్షుడు కామల్ల ఐలయ్య, నాయ కులు రొయ్యల కృష్ణమూ ర్తి, బత్తిని నర్సింహ్మా గౌడ్ తదితరులు పార్టీ కార్యకర్త లు, తమ అనుచరులతో కలిసి మౌలాలి, వినాయక్ నగర్ ల మీదుగా వివిధ వాహనాలతో ర్యాలీగా బయలు దేరి వెళ్లారు.

## అధినేత కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్న 'రాగిడి లక్ష్మారెడ్డి'



**మల్కాజిగిరి, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి గురువారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ల చేతుల మీదు గా బిఫారం అందుకున్నా రు. ఈ కార్యక్రమానికి హజరైన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి, మల్కాజి గిరి, ఎల్బీనగర్, ఉప్పల్, కుత్బుల్లాపూర్ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి,బండారి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యే కే.పి వివేకా నంద్, ఎమ్మెల్సీలు యెగ్గె మల్లేశం, బొగ్గారపు దయా నంద్, ఎన్నికల ఇంచార్జ్ లు నందికంటి శ్రీధర్, జహంగీర్ పాషా తదితరు లు రాగిడి లక్ష్మారెడ్డి కి శు భాభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మల్కాజిగిరి గడ్డ బీఆర్ ఎస్ అడ్డా అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాలి

– మండల ఎన్నికల అధికారి పర్వీన్ షేక్



**జహీరాబాద్, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును హక్కును మద్యం కు డబ్బుకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటును సద్విని చేసుకోవాలని హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం గాంధీ చౌరస్తా వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. అదే విధంగా అవసరమైన చోట టెంట్లు కూడా ఏర్పాటు చేసుకో వాలని ఆమె సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ సర్వేర్ వివిధ గ్రామ పంచాయతీల అధికారులు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ తరలి వెళ్లిన నాయకులు



**తొగుట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి ):**మెదక్ కలెక్టర్ ఆఫీస్ లో భారతీయ జనతా పార్టీ తరపున మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా రఘునందన్ రావు మొదటి విడత నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఈరోజు మెదక్ పట్టణ కేంద్రంలో సాయంత్రం జరిగే భారీ ర్యాలీకి మద్దతుగా బయలుదేరిన తొగుట మండల బిజెపి నాయకులు..కార్యక్రమంలో భాగంగా బిజెపి సీనియర్ నాయకులు చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు మరియు ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నరసింహులు మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ గడ్డపైన కాషాయ జెండా నెరవేయడమే లక్ష్యంగా తాము పని చేస్తామని తెలియజేయడం జరిగింది అదేవిధంగా బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల డిపాజిట్లు గల్లంతవడమే కాయం అని వారు అన్నారు. మరియు దొరల పాలన పోయి ప్రజలను దోచుకునే పాలన వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చి 100 రోజులు దాటినా ఇప్పటివరకు తాము ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కావున మెదక్ ప్రజలు ఈ ఇరు పార్టీలకు చెంపపెట్టుగా రఘునందన్ రావు ని భారీ మెజార్టీతో గెలిపించి మోడీ గారికి మెదక్ పార్లమెంటు నియోజకవర్గం బహుమతిగా ఇవ్వదలుచుకున్నారని పేర్కొనడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తొగుట మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, సిలివేరి నరేష్ గౌడ్ లింగాపూర్, లింగంపేట మరియు కాన్గల్ బూత్ అధ్యక్షులు అక్కరాజు ఆంజనేయులు, గొడుగు కరుణాకర్, మాదారం ప్రవీణ్ మరియు నాయకులు బిక్కునూరి బాలరాజు, అక్కరాజు భూమయ్య, బిక్కునూరి అనిల్, అబ్బనబోయిన మల్లయ్య, మోతి స్వామి, రంజిత్, అనిల్, మోహన్, శ్రీకాంత్, పోతరాజు శంకర్, .అజయ్ ముదిరాజ్, రమేష్, మనోహర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు మండల వ్యవసాయ శాఖ సూచనలు

**యాచారం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** రేపటి నుంచి 3 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉ ండడంతో మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ రైతులకు వాతావరణ ఆధారిత పలు వ్యవసాయ సలహాలు, సూచనలు చేశారు. కోసిన పంటలను సురక్షితంగా ప్రాంతాలకు తరలించాలని ఒకవేళ ధాన్యాన్ని మార్కెట్ కు తరలించినచో ధాన్యం తడవకుండా ప్లాస్టిక్ కవర్లతో కప్పి ఉంచాలన్నారు. వేసవిలో పండ్ల తోటల్లో గుంతలు తవ్వి ఎండనివ్వాలని దీనివల్ల నేలలో తెగుళ్లు కలిగించే శిలీంద్రాలు నశిస్తాయన్నారు. అనంతరం పండ్ల మొక్కలను నాటుకోవడం మంచిదన్నారు. నేలలోని పోషక విలువల సమాచారం కోసం మట్టి నమూనాలు పరీక్ష చేయించుకోవాలన్నారు. వేసవిలో తమ పంటల విషయంలో ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.



# చిన్నా రెడ్డి వర్సెస్ మేఘా రెడ్డి

– బిఆర్ఎస్ నాయకుల చేరికపై

ఎమ్మెల్యే ఎదుట చిన్నా రెడ్డి అనుచరుడు ఆత్మహత్య యత్నం

– కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వనపర్తి కాంగ్రెస్ లో మాత్రం వర్గ పోరు మాత్రం ఆగడం లేదు.మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి వద్ద విబేధాలు రావడంతో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన మేఘా రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే టికెట్ దక్కింది. మొదట నుంచి పార్టీని నమ్మకున్న చిన్నా రెడ్డికి టికెట్ రాలేదు. ఆ తర్వాత జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో మేఘా రెడ్డి గెలవడం..ప్రభుత్వం ఏర్పాటు తర్వాత చిన్నా రెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘ%శీ% ఉపాధ్యక్షుడి పదవి రావడం జరిగింది.దీంతో వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి వర్గీయులు–చిన్నా రెడ్డి వర్గీయుల మధ్య వర్గ పోరు జరుగుతూనే వస్తుంది.గురువారం తాజాగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇంటి ముందు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గోపాల్ పేట మండలానికి సంబంధించి బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఇద్దరు నాయకులను పార్టీలో చేర్చుకునే విషయంపై మండలానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేతో సంప్రదింపులు జరుపగా..ఎంపీ ఎన్నికల నేపథ్యంలో బి ఆర్ ఎస్ నాయకులను పార్టీలోకి తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలియడంతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉ పాధ్యక్షుడు చిన్నారెడ్డి అనుచరుడిగా ముద్రపడ్డ గోపాల్ పేట మండల పార్టీ అధ్యక్షుడు గుంట్రాతి గణేష్ గౌడ్, మరి కొంతమంది ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేశారు. కేసులు పెట్టారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే వాళ్లు పార్టీలోకి వస్తే మా పరిస్థితి ఏంటి..!? వాళ్లను పార్టీలోకి చేర్చుకోవద్దు అంటూ వాదనకు దిగారు. ఈ నేపథ్యంలో గణేష్ గౌడ్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టె తెచ్చి నన్ను అంటి పెట్టండి అంటూ ఎమ్మెల్యే మెగా రెడ్డికి అగ్గిపెట్టె ఇవ్వబోయాడు. పోలీసులు వెంటనే స్పందించి గణేష్ గౌడును దూరం తప్పించి అగ్గిపెట్టె తీసేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల మధ్య కొంతసేపు తోపులాట జరిగింది. పోలీసులు కలుగజేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## ప్రతి రూపాయి ఎన్నికల వ్యయం కింద జమ చేయాలి

– వనపర్తి జిల్లాలో పర్యటించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ వ్యయ పరిశీలకులు సౌరభ్





**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):**పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి తరపున ప్రచారానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి ఎన్నికల వ్యయం కింద జమ చేసేవిధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ వ్యయ పరిశీలకులు సౌరభ్ ఆదేశించారు.నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన సౌరభ్, 2013 బ్యాచ్ ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ , ఛత్తీస్ ఘడ్ అధికారి గురువారం ఉదయం వనపర్తి జిల్లాలో పర్యటించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పెబ్బేరు వద్ద ఎన్నికల వ్యయ పరిశీలకులను కలిసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు.అనంతరం వనపర్తి శివారులోని మెట్టుపల్లి వద్ద విధులు నిర్వహిస్తున్న స్తాటికల్ సర్వలియన్స్ బృందం ను కలిసి వారి పనితీరును పరిశీలించారు.అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.బ్యాంకుల నుండి జరిగే లావాదేవీలు అధికమొత్తంలో డబ్బు లావాదేవీల పై ఎలాంటి నిఘా పెట్టారు, లిక్కర్ కంట్రోల్ విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి సమీకృత కంట్రోల్ రూమ్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరీ కమిటీ సెంటర్ ను పరిశీలించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన పరిశిలకులు ప్రచారానికి పార్టీ ద్వారా, అభ్యర్థి తరపున ఖర్చు చేసే ప్రతి పైసా ను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తె వెంటనే తన ఫోన్ నెంబర్ 8019832010 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఎన్నికల్లో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కించి మదింపు చేయడం జరుగుతుంది ఖర్చులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్.ఎస్.టి.,వి.ఎస్ టి బృందాల పనితీరు, ఎక్సైజ్ శాఖ ద్వారా చేపట్టిన చర్యలు, బ్యాంకు లావాదేవీల పై నిఘా, మీడియా ద్వారా చేసే ప్రచార ఖర్చుల లెక్కింపు తదితర అంశాలను వ్యయ పరిశీలకులను విశదీకరించారు.1950 టోల్ ఫ్రీ ద్వారా వచ్చే ఫిర్యాదుల, సి.విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు వచ్చిన 7 ఫిర్యాదుల పరిష్కారం, వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సమీకృత కంట్రోల్ రూం లో ఏర్పాటు చేసిన సాంకేతికతను దగ్గరుండి వివరించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ వెంకటేశ్వర్లు,నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెసులోకి కొనసాగుతున్న చేరికలపర్వం

– కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పెద్దమందడి మండలం

వెల్టూర్ గ్రామానికి చెందిన 60 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** వనపర్తి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపర్వం కొనసాగుతోంది ఈ సందర్భంగా గురువారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి ఎమ్మెల్యే. మేఘ రెడ్డి వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలలో డిసిసిబి మాజీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, పెద్ద శ్రీనివాస్ రెడ్డి , నాయకులు తెలుగు వెంకటయ్య గుండెల ఆంజనేయులు లతోపాటు 60 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ వనపర్తి అసెంబ్లీ ఇంచార్జ్ అంశు వర్మ, ఎంపీటీసీ అంజనమ్మ రామచంద్రయ్య మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య, వివేకానంద, మహేష్ మాదిగ, దిండు రవీందర్, బంగ్లా బాబు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తడిచిపోకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

– అదనపు కలెక్టర్ యం నగేష్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్18(ప్రజా జ్యోతి):** అకాల వర్షం వస్తె ధాన్యం తడిచిపోకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ యం.నగేష్ ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం పెద్దమందడి మండలంలోని వెల్టూరు గ్రమామం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షం వస్తె ధాన్యం తడిచిపోకుండా వెనువెంటనే మిల్లులకు తరలించాలని మిగిలిన వాటిపై టార్పాలిన్ లు కప్పి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసి డబ్బులు సకాలంలో జమ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు.అనంతరం వెల్టూర్, చిల్కటొని పల్లి, ముందరి తాండా ,గోపాల్ పేట మండలంలోని బుద్దారం, పోలికేపహాడ్, తాడిపర్తి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.పోలింగ్ రోజున అవసరమైన మౌళిక సదుపాయాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు.

# కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

– జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లాలో గల బీమారం, మేడిపల్లి మండలాల్లోని భీమారం, లింగంపేట, మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి నాణ్యత గల వరిని కొనుగోలు చేయాలని కేంద్ర ఇంఛార్జిలను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. కేంద్రంలోని వారికి ఓఆర్ఎస్ పాకెట్స్ లను పంపిణీ చేశారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

– అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్

– ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ -18:** ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు జరిగే ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పెద్దపెల్లి జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . మన పెద్దపల్లి జిల్లాలో ఓపెన్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం 2 పరీక్ష కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, డిప్యూటీ తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని, ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్షల సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, పెద్దపల్లి మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ స్థలంకై జీవో జారీ చేయడం హర్షణీయం

– మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

**వేములవాడ, ఏప్రిల్ 18:(ప్రజా జ్యోతి):** తెలంగాణలోని 33 జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి హాస్టల్ భవన నిర్మాణం కొరకు కేటాయిస్తూ జీవో జారీ చేయడం హర్షణీయమని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ-మురళి, వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు పార్లమెంట్ ఎన్నికల తర్వాత మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కమిటీ, కార్పొరేషన్ ఫండ్స్, హాస్టల్స్ భవన బిల్డింగ్ నిర్మాణం కొరకు ఐదు కోట్ల రూపాయలు ఫండ్స్ ఇవ్వాలని, కోకాపేటలో ఆత్మగౌరభావ నిర్మాణం కొరకు 20 కోట్ల రూపాయలు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన పార్లమెంటు ఎన్నికలలో అవకాశం ఇవ్వాలని ,నామినేటెడ్ పదవులలో రాజ్యసభలో కానీ, ఎమ్మెల్సీలు కానీ, స్టేట్ కార్పొరేషన్ మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ కోరారు.

# భూగర్భ జలాలు పెంపోందించడం మనందరి బాధ్యత

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -18:** భూ గర్భ జలాలను పెంపోందించడం మనందరి బాధ్యత అని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ తో కలిసి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టుకుని భూ గర్భ జలాలను పెంపోందించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద వర్షపు నీటిని ఇంకేలా చేసేందుకు వీలుగా 19 స్పాట్లను గుర్తించి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని, వచ్చే వర్షాకాలం నాటికి ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వాటర్ హార్వెస్టింగ్ లో భాగంగా మనమంతా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.